# ముక్కోటి ఏకాదశికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం





## జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్12: ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సెక్టార్లకు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 22వ తేదీ సాయంత్రం తెప్పోత్సవం, 23వ తేదీ ఉదయం స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు వీక్షణకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాటు చేయాలని అధికారుల ఆదేశించారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులు సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా బారికేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. గోదావరి లోతును తెలియజేయు విధంగా ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. 22వ తేదీన నది ఐలాండ్లో బాణాసంచాలు కాల్చటలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. భద్రాచలం విచ్చేయు భక్తులకు స్వామివారి ప్రసాదాలు అందించడానికి వీలుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. రెండు లక్షల లడ్డూలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ నెల 18వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. దేవస్థానం, స్నానాల ఘాట్ వంతెన, కరకట్టలను విద్యుద్ధి కరణ చేయాలని చెప్పారు. మొత్తం మండపాన్ని 7 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్ కు బారి కేడింగ్ చేయాలని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తులకు సమాచారం అందించేందుకు ప్రధాన కూడళ్ళలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. 22, 23 రెండు రోజులు అత్యంత ముఖ్యమైన రోజులని అధికారులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సురక్షిత మంచినీరు, ఆహార పదార్థాలను తనిఖీ చేయాలని మిషన్ భగీరథ, పౌరసరఫరాలు, ఆరహార తనిఖీ అధికారులను ఆదేశించారు. తెప్పలోనికి. అనుమతించే వ్యక్తులకు పాసులు జారీ చేయాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని డిపివోకు సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో భక్తులకు సురక్షిత మంచినీరు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని, మంచినీటి పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. లాంచ్ యొక్క పటిష్టతను తనిఖీ చేసి ఇరిగేషన్ అధికారులు ధ్రువీకరణ నివేదిక అందచేయాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పర్ణశాలకు కూడా అదుపు బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రాచలం బస్టాండ్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని చెప్పారు. బస్టాండ్ పరిశుభ్రంగా ఉంచాలని అదనపు సిబ్బంది ఏర్పాటు ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపెట్టాలని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటుతో పాటు తగినన్ని మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాదికారికి సూచించారు. దేవాలయ పరిసరాల్లో ఆరు అత్యవసర వైద్య చికిత్సా కేంద్రాలు ఏర్పాటుతో పాటు 25 మంది డాక్టర్లు, 85 మంది పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర సేవలకు బెడ్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. 22, 23 తేదీల్లో మద్యం అమ్మకాలు నిలిపివేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. సమీప రాష్ట్రంలో జిల్లాకు సరిహద్దునున్న ప్రాంతంలో. మద్యం అమ్మకాలు నిలుపుదలకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే 22, 23 తేదీల్లో మాంసపు విక్రయాలు నిలుపుదల చేయాలని చెప్పారు. పార్కింగ్, ట్రాఫిక్ ఆంక్షలు ఆర్టీవో, పోలీసులు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. విద్యుత్ సమస్య వస్తే తక్షణమే సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. హెూటల్స్ లో తిను బండారాలను తనకి చేయాలని, అధిక ధరలకు విక్రయించకుండా ధరలు నిర్ణయించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఐటిడిఎ పి ఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్ రాజు, డిఆర్ఓ రవీంద్రనాథ్, దేవస్థానం ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తర ద్వార దర్శనం, దేవస్థానం, తెప్పోత్సవం జరుగు ప్రాంతాలను పరిశీలించారు. చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మండపంలో భక్తులు తిలకించేందుకు ఎల్ ఈ డి టివిలు ఏర్పాటు చేయాలని చెప్పారు.



## రామక్కపేటలో గ్రామసభ నిర్వహించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, సమస్యలపై చర్చ

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 12. గ్రామంలో ఉన్న సమస్యలు ఆర్థిక స్థితిగతులపై గ్రామసభ ద్వారా చర్చించడం జరిగిందని గ్రామ సర్పంచి పద్మ ప్రభాకర్ ఎంపిటిసి శోభ స్వామి తెలిపారు సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రామప్పపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత మొదటిసారిగా గ్రామసభ నిర్వహించడం జరిగిందన్నారు గ్రామపంచాయతీలో ఉన్న నిధులు ఉన్న పెండింగ్ లో ఉన్న పనులపై చర్చించడం జరిగిందన్నారు గ్రామంలో ఉన్న సమస్యలపై పరిష్కారం కోసం అందరి సహకారం ఎంతైనా అవసరమన్నారు గ్రామపంచాయతీ ఆర్థిక పరిస్థితులను బట్టి గ్రామం లో అభివృద్ధి పనులు చేస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు అంగన్వాడి ఆశ వర్కర్లు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## వీరారెడ్డిపల్లిలో పోలీస్ కళాబృందం చేత కనువిప్పు కార్యక్రమం

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 12, సిద్దిపేట జిల్లా అక్బర్పేట భూంపల్లి మండలం వీర రెడ్డి పల్లి గ్రామంలో సోమవారం రాత్రి భూంపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు మూఢనమ్మకాలు నమ్మవద్దని చిన్న చిన్న తగాదాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసినా బ్యాంకు వివరాలు ఏటీఎం కార్డుల వివరాలు అడుగుతే ఎట్టి పరిస్థితుల్లో భువనేశ్వర్ సూచించారు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు కనువిప్పు కార్యక్రమం ద్వారా మూఢనమ్మకాల పై మద్య%శీ% తాగడం వల్ల నష్టాలు కుటుంబ కలహాలు గురించి పేకాట ఆడడం వలన కుటుంబంలో జరుగుతున్న పరిణామాలను వరకట్నం పై జరుగుతున్న సంఘటనలపై ఇతర రాత్ర కార్యక్రమాల గురించి వివరించి చెప్పారు ఈ కార్యక్రమంలో భూ%శీ%పల్లి ఎస్సై భువనేశ్వర్ తో పాటు పోలీస్ సిబ్బంది కలబృందం పాల్గొన్నారు.



## అసంపూర్తిగా మిగిలిన సిసి రోడ్డు పనులు కాలనీవాసుల ఇబ్బందులు

**తూప్రాన్ మున్సిపాలిటీ 13 వార్డు లో అటు ఇటు సిసి రోడ్డు , మధ్యలో కాళీ.**

**ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు... చోద్యం చూస్తున్న అధికారులు**




మెదక్ తూప్రాన్ డిసెంబర్ 12 వాయిస్ టుడే ప్రతినిధి :- మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి అనివార్య కారణాల వల్ల అసంపూర్తిగా వదిలేశారు.సీసీ రోడ్డు అటు ఇటు వేసి మధ్యలో వేయక పోవడం ప్రయాణికుల అవస్థలు పడుతున్నారు. వారి వారి గమ్యాలకు వెళ్లాలంటే చుట్టూ తిరిగి వెళ్తున్నారు. లీడర్ల లోపమా? నాయకుల లోపమా? అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. దీని కారణంగా అట్టి రోడ్డు వెంబడి ప్రయాణించే వాహనదారులు కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అధికారులకు ఈ సమస్య గురించి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.వెంటనే అసంపూర్తిగా మిగిలిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని అధికారులు స్వయంగా పర్యవేక్షించి పనులు పూర్తి చేసి సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు మీడియా ద్వారా కోరుతున్నారు. ఇకనైనా జిల్లా ప్రభుత్వ అధికారులు స్పందించాలని కాలనీవాసులు మీడియా ద్వారా తెలిపారు.



## మాజీ మార్కెట్ చైర్మన్ పోతంశెట్టి చక్రపాణి ప్రధమ వర్ధంతి సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మార్కెట్ చైర్మన్ పోతంశెట్టి చక్రపాణి ప్రధమ వర్ధంతి సభలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని చక్రపాణి చిత్రపటానికి పుష్ప గుచ్చాలు వేసి నివాళులర్పించారు. మంగళవారం రోజు భువనగిరి పట్టణంలోని ఎం ఎన్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన పోతంశెట్టి చక్రపాణి(ఉమ్మడి నల్గొండ,రంగారెడ్డి జిల్లాల మదర్ డైరీ మాజీ చైర్మన్ & భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ) ప్రధమ వర్ధంతి సభ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషిచేసిన మహానేత పోతంశెట్టి చక్రపాణి నేడు మనలో లేకపోవడం బాధాకరమని, ఆయన నడిచిన బాటలో ప్రతి కార్యకర్తలను నడుస్తూ ఆయన ఆశయాలను సిద్ధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,పోతనక్ ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్,పోతంశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు పోతంశెట్టి రవీందర్, బట్టు రామచంద్రయ్య, ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు,కార్యకర్తలు, ప్రముఖులు హాజరయ్యారు.




## 101 టెంకాయలతో మొక్కు తీర్చుకున్న అభిమాని

మక్తల్ డిసెంబర్ 12 వాయిస్ టుడే ప్రతినిధి: మఖ్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా వాకిటి శ్రీహరి అద్భుత విజయం సాధించడంతో... కాచ్ వార్ గ్రామానికి చెందిన నారాయణ గౌడ్ 101 టెంకాయలతో మొక్కు చెల్లించుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేగా గెలిస్తే...101 టెంకాయలు ఆంజనేయ స్వామికి చెల్లిస్తానని మొక్కుకోగా...17 వేలకు పైగా మెజారిటీతో వాకిటి శ్రీహరి విజయం సాధించారు. దీంతో కార్తీక అమావాస్య సందర్భంగా కాచ్ వార్ ఆంజనేయ స్వామి ఆలయంలో వాకిటి శ్రీహరి సమక్షంలో...101 టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. వాకిటి శ్రీహరి విజయంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాల వల్ల ఉరివేసుకొని వ్యక్తి మృతి

చేవెళ్ల...డిసెంబర్ 12(వాయిస్ టుడే) శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో కుటుంబ కలహాల వల్ల వ్యక్తి ఉరి వేసుకుని చనిపోయిన సంఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంకర్ పల్లి మండలం బుల్కాపురం గ్రామానికి చెందిన మల్కారం శంకరయ్య తండ్రి బుచ్చయ్య,(38) వ్యవసాయం వేసుకొని జీవనం శంకరయ్య కు లలిత అనే మహిళతో పెళ్లి జరిగి ఒక కూతురు మరియు ఒక కొడుకు సంతానం ఉన్నారు. కుటుంబ కలహాలు నేపథ్యం లో భార్య భర్తల ఇద్దరు మధ్యలో గొడవల వల్ల దూరంగా ఉన్నారు. లక్ష్మీ అనే మహిళతో మళ్లీ వివాహం జరిగింది. జరిగిన 11 సంవత్సరాలుగా మంచిగా ఉన్న మృతుడు గత సంవత్సరం క్రితం నుండి మృతునికి వరుసకు చిన్నమ్మ అయిన సక్కుభాయి తో సహా జీవనం చేస్తున్నాడు. తన భార్య అయిన లక్ష్మీ ని ఇబ్బంది పెట్టగా అదే విషయం లో గత 15 రోజుల క్రితం పంచాయతీ పెట్టి అతన్ని మంధలించగా ఆ విషయాన్ని మృతడు మనస్థాప%శీ% తో మంగళవారం శంకర్ పల్లి లోని సక్కుభాయి వాళ్ళ ఇంటికి వెళ్లి రాత్రి సమయంలో ఉరి పెట్టుకున్నాడు. ఇంటి పక్క వాళ్ళు చూసి సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి కి తరలించేలోపే చనిపోయినట్లు డ్యూటీ డాక్టర్లు తెలిపారు. విషయంలో తెలుసుకున్న శంకర్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బేగంపేట పరిధిలో పేకాట స్థావరం పై పోలీసుల దాడి.. ఆరుగురు అరెస్టు



దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 12, సిద్దిపేట జిల్లా రాయపోలు మండలం బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎల్కల్ గ్రామంలో పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి 1200 వందల నగదును స్వాధీనం చేసుకున్నట్లు బేగంపేట ఎస్సై అరుణ్ తెలిపారు ఎలుకల్ గ్రామానికి చెందిన రామచందర్ గౌడ్ ఇంటి వద్ద ఆరుగురు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రాగా దాడులు చేసినట్లు వివరించారు ఫామ్ హౌలలో ఇళ్లల్లో బహిరంగ ప్రదేశాలలో పేకాట జూదం ఆడినట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

## గంభీరావుపేట లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్, టీఎస్కేసీ సహకారంతో విద్యార్థులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం

గంభీరావుపేట డిసెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్, టీఎస్కేసీ సహకారంతో విద్యార్థులు ఉపాధి పొందేలా చేసేందుకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించింది. ఇరువై ఒక్కట శతాబ్దపు నైపుణ్యాలు ఉద్యోగావకాశాలు మరియు కెరీర్ గైడెన్స్ అనే శీర్షిక కింద, విద్యార్థులకు ట్రైనర్ మార్క్ లూయిస్ హార్న్ మరియు ఇతరులు శిక్షణ ఇస్తారు. విద్యార్థులకు లైఫ్ స్కిల్స్, ప్రొఫెషనల్ గ్రూమింగ్, ఎఫెక్టివ్ స్పీకింగ్, టీమ్వర్క్, గోల్ సెట్టింగ్, టైమ్ మేనేజ్మెంట్ వంటి వాటిపై అవగాహన కల్పిస్తారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు సర్టిఫికెట్లు అందించబడతాయి.గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి విజయ లక్ష్మి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి, విద్యార్థులు తమ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని విద్యార్థులకు తెలియజేశారు. కెరియర్ గైడెన్స్ కోఆర్డినేటర్ శ్రవణ్, వైస్ ప్రెసిడెంట్ దాస్, అధ్యాపకులు అడ్వివిష్ణు, ఆంజనేయులు, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

